వార్త



30-07-2014 పేజీలు 16


# వైద్యవిద్యకు బెలారస్ యూనివర్శిటీ బెస్ట్

## బెలారస్ మెడికల్ యూనివర్శిటీ వైస్‌డీన్ ఎలీనాటెలికోవా

రాజమండ్రి, జూలై 28,ప్రభాతవార్త

వైద్య విద్యకు యూరప్‌దేశంలోని బెలారస్ మెడికల్ యూనివర్శిటీ చాలా ప్రసిద్ది చెందినదని, ఈ మెడికల్ కాలేజీలో ఏటా ప్రపంచంలోని అనేక దేశాలనుంచి పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు చేరుతున్నారని బెలారస్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఎలీనా బెలికోవా అన్నారు. స్థానిక హోటల్ ఆనంద్‌రీజన్సీ సెనేట్ హాల్‌లో మంగళవారం హైదరాబాద్‌లోని మెడికో అబ్రాడ్ సంస్థ ఆధ్వర్య ంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఎలీనా ప్రసంగించారు. సమావేశానికి మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్టనర్ వి.రాజారాయ్ అధ్యక్షత వహించారు.ప్రవేశ రుసుం,డొనేషన్లు భారంలేకుండా విదేశీ వైద్యవిద్యకి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపడంతో భారతదేశం నుంచి వైద్య విద్య కోసం విదేశాలకు వెల్లే వారి సంఖ్య అధికమైందన్నారు. ఈ అవకాశాన్ని మరింత చేరువ చేసేందుకు ప్రజల ముందుకు వచ్చామన్నారు. మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్టనర్ రాజారాయ్




విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ ఇది మన దేశంలోని వైద్యవిద్యార్థులకు ఒక చక్కటి అవకాశమన్నారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యవిద్యలో ఐదు దశాబ్దాల అపార అనుభవం కలిగిన సంస్థ బెలారస్ వైద్య కళాశాల అన్నారు.ప్రభుత్వ పరిశీలనలోని ఈ యూనివర్శిటీలు పూర్తి భరోసా ఇస్తాయన్నారు.